# ఆరాధన

కవితలు:
కవి: శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు.
కవిత: అన్వేషణ నుంచి కొన్ని పద్యాలు.

తేటగీతి:

1.
సకలశాస్త్రముల్ నేర్చిన చక్కనయ్య!
విశ్వమంతయు నీదిగా విమలగాత్ర!
సర్వ లావణ్యమూర్తివి చారునేత్ర!
నీకె తగియుండు గర్వంబు నీరజాక్ష.

2.
కొండ వాగుల గంతులో గొంతసేపు,
కోకిలా రవముల మరికొంత తడవు
కూన యిజ్జుల చెలగాట గొంతసేపు
నాట్యమాడుచు నుంటివా? నల్లనయ్య!

3.
చంటిపాపల చిందులో గంటినేను
ముద్దు బాలిక నగవులో మురిసి మురిసి
కోమలాంగుల చూపులో గోచరించు
యంద మెందెందు కనబడు నందెగలవు.

4.
జ్ఞానశక్తులపెక్కడో జగతినెల్ల
త్రిప్పుచున్నట్టు తప్పక యొప్పుకొందు

అట్టి శక్తికి రూపం బదెట్టిదనిన
జెప్పగాలేము రూఢిగా జెప్పలేము.

5.
అట్టి ఖండముగాననట్టి యాత్మజ్ఞాన
సంపదలు నాకు దయచేయు సాధుచరిత
పతన మేమియు లేకయే పాటుబడుచు
తుదకు నినుజేర కృషిజేతు ముదముతోడ.

---

ఆరాధన కవిత:

1.
బిడ్డతల్లికై పిలపించు పిక్కటిల్లు
మొక్క వెలుగుకై వీక్షించు మ్రొక్కుచుండు
నట్టి సహజభక్తిని నేను నార్తితోడ
వేడుచుంటిని నినుగోరి వేగరావె!

2.
వయసు మీరిన నాకింక వలపులేమి?
తుచ్ఛవాంఛల నన్నిటి ద్రోసి పుచ్చి,
దివ్యమంగళరూపుని దీప్తిలోన
మునిగి తేలుచు నేనింక ముక్తిగాంతు.

3.
మధ్య మధ్య అదెందుకో మందగిల్లు
భక్తి నీ మీద నయ్యది బాధగొల్పు
నీదులోపంబుగా దోచు నీరజాక్ష!
భక్తి కలిగించు కాపాడు భక్తవరద!

---

ఉత్పల మాల:

1.
రాముని భక్తితో గొలచి రాగసుధా రసపాన మత్తతన్
నామము జేయుచున్ మదిని నాదగు వాంఛల వీటిబుచ్చి నే
కామములేని భక్తినిల గానము జేయుచు సౌక్కుచుందు నా
రాముని దివ్యపాదముల రంజనతో భజియించు సర్వదా.

తేటగీతి:

1.
చీమలో మరి బ్రహ్మలో శివునియందు
వెలయుచున్నట్టి యోదేవ! వేరులేక
అన్నిజీవుల ప్రేమతో నాదరింతు
అదియు నా సమారాధన మందుకొనుము.

ఆవేదన లోంచి కొన్ని కవితలు:

తేటగీతి:

1.
ఓయి శ్రీకృష్ణరావోయి వాయిగాను
పాడు మింకొకసారి నా పజ్జనిల్చి
యాడు మా పాట పాడి నా యంతరాత్మ
పొంగి పొరలంగ చలమేల భుపిని సఖుడ!

కందము;

1.
పీనులు నిండెను నీ మృదు
గానము విన్నంతలోన కరగెన్ మనసున్
పూనుము మురళిని మరలను
మానక ననుజేర రమ్ము మాధవ వేగన్.

తేటగీతి:

1.
మురళి గానంబు పీనుల మ్రోగుచుండె
పరిమళంబులు గాలిలో పరుగులిడును
గాలి సోకిన నామేను గగురుగొల్పు
వేగరావయ్య! గోపాల! వేగరమ్ము!

కవితలో కొన్ని పద్యాలు:

తేటగీతి:

1.
చంటిపిల్లలకేనియు సరసరీతి
అర్ధమగునట్టి భాషలో నార్తితోడ
మధురసుకుమార లావణ్య మధువుజిల్కు
కవిత కర్తకు నిజమగు ఘనతగూర్చు.

చంపకమాల:

1.
కవుల మనోజ్ఞభావము లఖండ ప్రగాఢ
రసస్వరూపముల్

కవుల వినోదలీలలు వికారవినూత్నవిశేష వేషముల్
కవుల మిఠారిభాషలు వికాస వివేక గభీరఘోషముల్
కవుల విషాద జీవిత మగాధమభేద్య సజీవ కావ్యమున్.

కందము:

1.
విమల వికాసముతో ను
త్తమ రత్నవితతు లగాధ తలమున నెన్నో
యమరినభాతి సుకవులున్,
సుమతులు లెక్కకునురాని చోద్యంబకటా!
శిల్ప శిల్పి సంవాదము నుంచి కొన్ని కవితలు:

తేటగీతి:

1.
చలువరాతిలో జిత్రించి జాలిలేక
వస్త్రహీనంబు గావించి పట్టపగలు
రచ్చకీడ్చిన శిల్పిని రంభయలిగి
తిట్టుచున్నది నాముందు గుట్టులేక.

తేటగీతి:

2.
కొంటెవారలు నామీద కొంతసేపు
చూపునిగిడించి వింతగా చూచుచుంద్రు
ఆడుదాని మొగంబునే చూడనటుల,
వాచిపోయెను కాబోలు వారి మనసు.

తేటగీతి:

3.

ఎన్ని కలలను గంటినో యెంచలేను
పీధి పీధిని పిహారించి పిసుగు లేక
పిశ్వమంతయు గాలించి పెదకినాను
తుట్ట తుదకు కంటిని నిను తోయజాక్షి.

తేటగీతి:

4.
సకల సంపూర్ణ సుకుమార చారువదన
నిన్ను నీరీతి సృష్టింప నేను నెట్టి
యోగసిద్ధులు నార్జించి త్యాగమొప్ప
ధారపోసితినో నీకు తట్టలేద?

తేటగీతి:

5.
అట్టి యందమున్ దాచంగ నర్థమేమి
మర్మమెందుకే యందంపు మగువనీకు
చీరెగట్టుట పింటివా చిలుక రాణి
వస్త్రధారణ మానవ వక్రరీతి.

తేటగీతి:

6.
పుట్టునప్పుడు కట్టునా పట్టుబట్ట
కాటిగట్టున వర్జించు కట్టుబట్ట
మధ్యనెందుకు కట్టుటల్ మనుజజాతి
డాబుదర్పంబుగా కేమి డబ్బుఖర్చు
అనిన అందాల్ ప్రతిమ యిట్లనియ మరల-

తేటగీతి:

7.
మానరక్షణ గాపించు మనుచునిన్ను
నాడు పాంచాలి ఆర్తితో వేడుకొన్న
ప్రోవగాలేద గోపాల బ్రోవవయ్య
దేవ! కాపాడుమోదేవ దీనురాల.

తేటగీతి:

8.
గొప్పవారల సౌధాల కొల్లగొట్టి
పూరిగుడిసెలలోకెల్ల దూరి నేను
రకరకంబుల రమణుల రమ్యతలను
ప్రోగుగా జేసియు నీ మీద పొదిగినాను.